# అనుమానిత లావాదేవీల సమాచారమివ్వండి

## బ్యాంకర్లకు ఎన్నికల అధికారి రొనాల్డ్‌రాస్ ఆదేశాలు

సిటీబ్యూరో, అక్టోబర్ 19 (నమస్తే తెలంగాణ) : ఎన్నికల ప్రవర్తనా నియమావళిలో భాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకుల్లో లెక్కకు మించిన నగదు అకౌంట్‌ల సమాచారాన్ని ఎన్నికల నోడల్ ఆఫీసర్ అకౌంటింగ్‌కు రోజు వారీగా రిపోర్ట్ ద్వారా అందించాలని జిల్లా ఎన్నికల అధికారి రొనాల్డ్ రాస్ తెలిపారు. గురువారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం పన్వర్ హాల్‌లో హైదరాబాద్ జిల్లాలోని అన్ని బ్యాంకు మేనేజర్లతో ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్ సమావేశం నిర్వహించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున బ్యాంకులలో జరిగే డిజిటల్ లావాదేవీలలో అనుమానిత, లెక్కకు మించిన నగదు అకౌంట్‌లపై నిఘా ఉంచి వాటి సమాచారాన్ని ప్రతి రోజు ఉదయం 10 గంటలలోపు జిల్లా ఎన్నికల అధికారికి పంపించాలని రోనాల్డ్‌రోస్ తెలిపారు. ఏటీఎంలలో నగదు డిపాజిట్ చేయడానికి వినియోగించే వాహనాలకు తప్పనిసరిగా జీపీఎస్‌ను ఏర్పాటు చేసి వాహనాలను పరిశీలించాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరించి ప్రతి వాహనాన్ని తనిఖీ చేయడం జరుగుతుందని, తరలిస్తున్న నగదుకు తప్పనిసరిగా డాక్యుమెంట్‌లు, క్యూఆర్ కోడ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ నగదుకు సంబంధించి రిసిప్ట్‌లను తప్పనిసరిగా కలిగి ఉండాలని రోనాల్డ్‌రోస్ సూచించారు.

### సమస్యలేని నగదును రిలీజ్ చేస్తున్నాం - జిల్లా ఎన్నికల ఉప అధికారి అనుదీప్ దురిశెట్టి



బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల అధికారి రొనాల్డ్‌రాస్, చిత్రంలో జిల్లా ఎన్నికల ఉప అధికారి అనుదీప్ దురిశెట్టి

నగరంలో పట్టుబడుతున్న నగదును పరిశీలించి ఎటువంటి సమస్య లేనప్పుడు వాటిని వేగవంతంగా రిలీజ్ చేస్తున్నామని జిల్లా ఎన్నికల ఉప అధికారి అనుదీప్ దురిశెట్టి తెలిపారు. నవంబర్ 13 నుంచి 30 వరకు పోటీలో పాల్గొనే రాజకీయ పార్టీల అభ్యర్థుల అకౌంట్ నంబర్లను సంబంధిత బ్యాంకులకు అందించడం ద్వారా వారి లావాదేవీలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో నోడల్ ఆఫీసర్ శరత్ చంద్ర, అడిషనల్ కమిషనర్ ఎలక్షన్ శంకరయ్య, ఐటీ అధికారులు మనీశా, ఆర్‌బీఐ మేనేజర్, హైదరాబాద్ జిల్లాలోని అన్ని బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

## హైకోర్టులో రీ-చెక్ యువర్ ఓట్

సిటీబ్యూరో, అక్టోబర్ 19(నమస్తే తెలంగాణ) : ఓటరు ఐడీ కార్డు ఉన్నంత మాత్రాన మీ ఓటు చెల్లదని, తుది ఓటరు జాబితాలో మీ పేరును రీ -చెక్ చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్ పేర్కొన్నారు. గురువారం హైకోర్టులో స్వీప్ యాక్టివిటీ కింద ఏర్పాటు చేసిన రీ-చెక్ యువర్ ఓట్ కౌంటర్‌ను డిప్యూటీ డీఈవో అనుదీప్ దురిశెట్టితో కలిసి రోనాల్డ్‌రోస్ పరిశీలించారు. ఈ సందర్భంగా రిజిస్టర్ ప్రొటోకాల్ శ్రీధర్ రావు, హైకోర్టు జడ్జిలు, న్యాయవాదులు, సిబ్బందితో మాట్లాడి ఓటరు జాబితాలో తమ పేరును ఎలా చెక్ చేసుకోవాలో అవగాహన కల్పించారు. VOTER.ECI.GOV.INలో ఓటరు జాబితాలో మీ పేరును చెక్ చేసుకోవచ్చన్నారు. ఇతర సందేహాలకు టోల్ ఫ్రీ నంబరు 1950ను సంప్రదించాలని ఎన్నికల అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో చార్మినార్ జోనల్ కమిషనర్ వెంకన్న, స్వీప్ నోడల్ ఆఫీసర్ అబ్దుల్ వకీల్, డిప్యూటీ కమిషనర్ డాకు నాయక్, జాయింట్ కమిషనర్ మంగతాయారు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఖైరతాబాద్ వైద్య జిల్లా డీఎంహెచ్‌వో డాక్టర్ పుట్ల శ్రీనివాస్

## సాధారణ ప్రసవాలకే ప్రయత్నించాలి

### డీఎంహెచ్‌వో డాక్టర్ పుట్ల శ్రీనివాస్

అమీర్‌పేట్, అక్టోబర్ 19 : వైద్యులు, సిబ్బంది అంతా సమష్టిగా కృషి చేసి ఖైరతాబాద్ వైద్య జిల్లాను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలపాలని ఖైరతాబాద్ డీఎంహెచ్‌వో డాక్టర పుట్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఇవటీలే ఖైరతాబాద్ వైద్య జిల్లా డీఎంహెచ్‌వోగా బాధ్యతలు చేపట్టిన పుట్ల శ్రీనివాస్ గురువారం అమీర్‌పేట్ క్లస్టర్ పరిధిలోని ఎస్ఆర్‌నగర్ యూపీహెచ్‌సీని సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బంది డాక్టర్ పుట్ల శ్రీనివాస్‌కు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమీర్‌పేట్ క్లస్టర్ ద్వారా జరుగుతున్న వైద్య సేవలను ఎస్‌పీహెచ్‌వో డాక్టర్ రేవతి డీఎంహెచ్‌వోకు వివరించారు. అనంతరం వైద్యులు, సిబ్బందితో కలిపి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాధ్యమమైనంత వరకు సాధారణ కాన్పులకే ప్రాముఖ్యతనివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ స్వప్న, డాక్టర్ సౌమ్య, డాక్టర్ శిల్ప, ఆర్‌బీఎస్‌కే మెడికల్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా అమీర్‌పేట్, శ్రీనివాస్ నగర్ ఇన్‌చార్జ్ డాక్టర్ దుర్గా సునీల్‌వాసా, డాక్టర్ కే.మాధురి, డాక్టర్ కే.సుకన్య, డాక్టర్ ప్రభు వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE IX ADDL CHIEF JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No, 488 of 2023

Between:
Smt Githa Sagar and others — Plaintiffs
And
The Commissioner, Greater Hyderabad Municipal Corporation, & another — Defendants

**NOTICE**

To
All concerned
This is to inform you that the above mentioned plaintiffs have filed the above suit seeking the relief of declaration as legal heirs of late Sri Sankara Kshira Sagar, If any member of the general public has any objection to grant such declaration, they are required to appear before the IX Addl Chief Judge City Civil Court, At: Hyderabad either in person or through duly appointed advocate on 22-11-2023 at 10.30 am and place their objections if any period. Please note that in case of absence the court shall proceed with the matter in accordance with law.
(ISSUED UNDER THE ORDERS OF THE COURT)

M/s Ganu & Co.
Advocates
M Narsimha Reddy
Amit Ganu
Ashish Kale
201-202, 3-5-874/A,
Vipanchi Estates,
Hyderguda, Hyderabad
Date: 18.10.2023


శంషాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ బారతీ హో ఆకేరి, తదితరులు

## పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు పూర్తి చేయాలి

### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ భారతి హో ళికేరి

శంషాబాద్ రూరల్, అక్టోబర్ 19 : పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు పూర్తి చేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి అధికారులకు సూచించారు. గురువారం శంషాబాద్ మున్సిపాలిటీలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగమణి, మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు, ఆర్‌జీఐఏ సీఐ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ప్రత్యామ్నాయ ఇంధన వనరులే కీలకం

### ఐఐసీటీ సైంటిస్టు గంగాగ్ని రావు

సిటీబ్యూరో, అక్టోబర్ 19 (నమస్తే తెలంగాణ) : ప్రత్యామ్నాయ ఇంధన వనరులే భవిష్యత్‌కు దిక్సూచి అవుతాయని ఐఐసీటీ సైంటిస్ట్ గంగాగ్నిరావు అన్నారు. వరల్డ్ బయోగ్యాస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ సదస్సులో ఆయన ముఖ్య ప్యానెలిస్ట్‌గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరిగిపోయే ఇంధన వనరులను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీకి ప్రాతినిధ్యం వహిస్తూ ఈ సమావేశంలో పాల్గొన్నట్లుగా వెల్లడించారు.

## దసరాకు 13 ప్రత్యేక రైళ్లు

సిటీబ్యూరో, అక్టోబర్ 19 (నమస్తే తెలంగాణ) : దక్షిణ మధ్య రైల్వే జోన్ ఆధ్వర్యంలో దసరా, దీపావళి పండుగల నేపథ్యంలో 13 ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేస్తూ గురువారం రైల్వే అధికారులు నిర్ణయం తీసుకున్నారు. సికింద్రాబాద్-సత్రగాచి, నాందేడ్-కాకినాడ టౌన్, సికింద్రాబాద్-నర్సాపూర్, విశాఖపట్నం-కర్నూల్ సిటీ స్టేషన్ల మధ్య ప్రత్యేక రైళ్లు రాకపోకలు కొనసాగుతాయన్నారు. ఈ రైళ్లు ఈ నెల 20 నుంచి నవంబర్ 15 వరకు రాకపోకలు కొనసాగుతాయన్నారు.

## సకల సదుపాయాలతో డీఆర్‌సీలను సిద్ధం చేయండి

### ఎన్నికల అధికారి రోనాల్డ్ రాస్


డీఆర్‌సీ కేంద్రాలను తనిఖీ చేస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్, అనుదీప్ దురిశెట్టి, పోలీసు అధికారులు

సిటీబ్యూరో, అక్టోబర్ 19 (నమస్తే తెలంగాణ ) ః ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు (డీఆర్‌సీ) ఎలాంటి అవరోధాలు లేకుండా అన్ని వసతులతో సిద్ధం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా డిప్యూటీ ఎన్నికల అధికారి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సందీప్ శాండిల్య, అదనపు పోలీస్ కమిషనర్ విక్రమ్ సింగ్ మాన్‌లతో కలిసి నగరంలోని పలు నియోజకవర్గాలకు సంబంధించిన ఏర్పాటు చేసే డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను రొనాల్డ్ రాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మొదటగా ఎల్బీస్టేడియంలోని ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి డీఆర్‌సీలను సందర్శించి ముషీరాబాద్ నియోజకవర్గానికి చెందిన డీఆర్‌సీ కేంద్రానిన్ని ఏవీ కాలేజీలో ఏర్పాటుకు ప్రతిపాదించారు. నిజాం కాలేజీలో ఏర్పాటు చేసే చాంద్రాయణగుట్ట నియోజకవర్గాల డీఆర్సీలను సందర్శించి ఏమైనా మరమ్మతులు ఉంటే త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. గోషామహల్ నియోజకవర్గానికి కోఠి ఉమెన్స్ కాలేజ్‌లో డీఆర్‌సీ కేంద్రం, కమలా నెహ్రూ పాలిటెక్నిక్ కాలేజీలో ఏర్పాటు చేసే చార్మినార్, సరోజినీ నాయుడు వనిత మహా విద్యాలయంలో ఏర్పాటు చేసే యాకత్ పుర నియోజకవర్గం డీఆర్‌సీ కేంద్రాలను తనిఖీ చేశారు. జేఎన్‌టీయూ ఫైన్ ఆర్ట్స్ కాలేజీలో ఏర్పాటు చేసే నాంపల్లి నియోజకవర్గ డీఆర్‌సీ, ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్ మాసబ్ ట్యాంక్‌లో ఏర్పాటు చేసి కార్వాన్ నియోజకవర్గం డీఆర్‌సీ, సాంకేతిక విద్య భవన్‌లో ఏర్పాటు చేసే బహదూర్ పుర నియోజకవర్గం డీఆర్‌సీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అనంతరం ఎన్నికల అధికారులు, పోలీసు అధికారులు తప్పిదాలు జరగకుండా జాగ్రత్తగా ఈవీఎంలను భద్రపరిచే కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కేంద్ర బలగాలను 24 గంటల పాటు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ కమిషనర్‌ను ఎన్నికల అధికారి రొనాల్డ్‌రాస్ కోరారు.




మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
సమర్పించు




పదవ డ్రా విజేతలు

| S No. | Gift | Winner Name | Coupon No. |
|---|---|---|---|
| 1 | 32" టెలివిజన్ | జోషి | 21542 |
| 2 | మొబైల్ | ప్రవల్లిక | 88436 |
| 3 | మైక్రో ఓవెన్ | సాయి కుమార్ | 37761 |
| 4 | గిఫ్ట్ వోచర్ | నవీన్ | 37575 |
| 5 | గిఫ్ట్ వోచర్ | రోషన్ | 92309 |